www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY



## తెలంగాణ దిక్సూచి

శనివారం | 27 | జూన్ | 2026 | పేజీలు: 08

# డ్రగ్స్ మహమ్మారిని తుదముట్టిద్దాం

### తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్, అక్షిత బ్యూరో :** మాదక ద్రవ్యాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబాలు, సమాజం, దేశ ఆర్థిక వ్యవస్థపై కూడా తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ఎస్ పి ఆధ్వర్యంలో లి2కేలి రన్ మరియు అవగాహన సమావేశం వికారాబాద్ జిల్లా బ్లాక్ గ్రౌండ్ లో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ డ్రగ్స్ అనేది ఒక మహమ్మారి, సరదాగా మొదలయ్యి, వ్యసనంగా మారి జీవితాలను సర్వనాశనం చేస్తుంది. ముఖ్యంగా బంగారు భవిష్యత్తు ..మిగతా 2లో



# పగిలిన రేకులు తాళాలు లేని తలుపులు !





**శిథిలమైన వాటర్ ప్లాంట్**

**లక్షల ప్రజాధనం బుగ్గిపాలు**

**సింగరేణి మౌనమేలా?**

**లక్షల ప్రజాధనం శిథిలమైతే జవాబు చెప్పేది ఎవరు..?**

**పంజాబ్‌గడ్డ మినరల్ వాటర్ ప్లాంట్ నిర్లక్ష్యానికి బలైపోతుంటే సింగరేణి యాజమాన్యం మౌనమెందుకు..?**

**భద్రాద్రి కొత్తగూడెం / అక్షిత బ్యూరో :** ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన పంజాబ్‌గడ్డ మినరల్ వాటర్ ప్లాంట్ నేడు శిథిలావస్థకు చేరుకోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఒకప్పుడు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో నిర్మించిన ఈ ప్లాంట్ ప్రస్తుతం పగిలిన రేకులు, తాళాలు లేని తలుపులు, రక్షణ లేని భవనంగా మారి అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా కనిపిస్తోంది. ఈ ప్లాంట్ ఏర్పాటు కోసం ట్రేడ్ యూనియన్లు, స్థానిక ప్రజలు ఎన్నోసార్లు విజ్ఞప్తులు చేసిన తర్వాత సింగరేణి యాజమాన్యం స్పందించింది. అయితే నిర్మించిన తర్వాత నిర్వహణను పూర్తిగా గాలికొదిలేయడంతో కోట్లాది రూపాయల ప్రజాధనం వృథా అవుతోందని స్థానికులు మండిపడుతున్నారు.

**ప్రజల కోసం నిర్మించారా... శిథిలాల కోసం వదిలేశారా..?**

రామవరం ప్రాంతంలో ఇప్పటికే తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. కిన్నెరసాని నీటి సరఫరా ఎప్పుడు ఉంటుందో తెలియని పరిస్థితుల్లో ఈ మినరల్ వాటర్ ప్లాంట్ ప్రజలకు ఎంతో ఉపయోగపడాల్సి ఉంది. కానీ ప్రస్తుతం ..మిగతా 2లో

# సీఎం సభ సజావుగా సాగేలా పటిష్ట చర్యలు

### రూ.13006 కోట్ల వ్యయం రోడ్లకు శ్రీకారం

### రాష్ట్ర రోడ్లు, భవనాలు, రవాణా శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్







**నల్గొండ, అక్షిత ప్రతినిధి :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆది వారం నాటి నల్గొండ జిల్లా పర్యటన ఆసాంతం ఎలాంటి ఇబ్బందులు లేకుండా సవ్యంగా సాగేలా ఏర్పాట్లు ఉండాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, రవాణా శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ అన్నారు. శుక్రవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రం లోని ఎన్ జి కళాశాల మైదానంతో పాటు, కనగల్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్న ..మిగతా 2లో

# ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు

### విద్య, ఆరోగ్యం, గృహాల అభివృద్ధిపై ప్రభుత్వ దృష్టి

### ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**మహబూబ్ నగర్ ,అక్షిత న్యూస్ :** ప్రజల సంక్షేమం, విద్యార్థుల భవిష్యత్తు మరియు గ్రామీణ అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని మాచన్ పల్లి గ్రామాల్లో బీరప్ప స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే ఎస్డీఎఫ్ నిధులు, ముడా నిధులతో నిర్మించిన బీరప్ప స్వామి దేవాలయ ..మిగతా 2లో



# డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యం

### యువత, విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

### తమ భవిష్యత్ ప్రణాళిక వైపు పయనించాలి

### ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

### జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ

**రాజన్న సిరిసిల్ల, అక్షిత బ్యూరో :** డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ..మిగతా 2లో

## ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు

**మొదటి పేజీ తరువాయి...**

మండపాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం, పిల్లల విద్య మరియు గృహాల నిర్మాణం ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని స్పష్టం చేశారు. ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలంటే సమయానికి వైద్యం అందించాల్సిన అవసరం ఉందని, ప్రజలు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అదే సమయంలో పిల్లలు చదువులో మెరుగైన స్థాయికి చేరుకోవాలని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలు సాధించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా రంగంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం, గురుకులాల్లో నాణ్యమైన విద్య అందించడం, విద్యార్థులకు పోషకాహారం అందించడం వంటి చర్యలు అమలు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ప్రస్తుతం పాఠశాలల్లో ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించడం వల్ల విద్యార్థుల హాజరు పెరిగిందని ఆయన చెప్పారు. ఈ విధానం ద్వారా గ్రామాల్లో నిర్మాణ రంగం కూడా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. "ప్రజల జీవితాల్లో శాశ్వత మార్పు తీసుకురావడమే మా లక్ష్యం" అని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గొర్రెల కాపరులు సహకార సంఘం అధ్యక్షులు శాంతన్న యాదవ్, మాచన్ పల్లి గ్రామ సర్పంచ్ మన్యంకొండ, పోతన్ పల్లి గ్రామ సర్పంచ్ మాధవ రెడ్డి, రామచంద్రాపురం గ్రామ సర్పంచ్ బాబురావు , మాచన్ పల్లి ఉపసర్పంచ్ కృష్ణయ్య , నాయకులు సాయిలు యాదవ్, భాస్కర్ రెడ్డి, గోవింద్ యాదవ్, నర్సింహులు యాదవ్, సాయిలు, శ్రీశైలం, సత్యం మల్లేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి...**

ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈగల్ ఫోర్స్ ఆద్వర్యంలో మాదక ద్రవ్యాలతో కలిగే నష్టాలపై జిల్లావ్యాప్తంగా వివిధ విద్యాలయాల్లో వారం రోజులుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాల దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈగల్ ఫోర్స్ ఆద్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కార్యక్రమాన్ని అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా నుంచి పద్మనాయక కల్యాణ మండపం వరకు నిర్వహించారు. అనంతరం మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలు, నష్టాలపై స్కూల్ విద్యార్థులు, సిరిసిల్ల నర్సింగ్ కళాశాల విద్యార్థుల ప్రదర్శనలు అందరినీ ఆలోచింపజేశాయి. డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. వివిధ స్టాళ్లను అతిథులు పరిశీలించి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు. లిపిల్లల భద్రత.. డ్రగ్స్ కు అడ్డుకట్టలి లిసే నో టూ డ్రగ్స్.. సే ఎస్ టూ లైఫ్లి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని ప్రకటన చేశారని గుర్తు చేశారు ఇందులో భాగంగా డ్రగ్స్ ను నిర్మూలించేందుకు రాష్ట్రంలో ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేసి విస్తృతంగా దాడులు చేస్తుందని తెలిపారు. యువత, విద్యార్థులకు డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వివరించారు. యువత సన్మార్గంలో వెళ్లేలా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ఈగల్ ఫోర్స్ టోల్ ఫ్రీ నంబర్ 1908, కంట్రోల్ రూం నంబర్ 8712671111, 112 నంబర్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీధర్ బాబు, డీఎస్పీలు నాగేంద్రచారి, శ్రీనివాసులు, ఎస్బీ డీఎస్పీ వెంకటేశ్వర్లు, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ మహేష్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మహమ్మారిని తుదముట్టిద్దాం

**మొదటి పేజీ తరువాయి...**





ఉన్న యువత సాలెగూడు లాంటి డ్రగ్స్ ఊబిలో చిక్కుకొని తమ జీవితాలను నాశనం చేసుకోవద్దు. ఇంట్లో ఒక్కరు డ్రగ్స్ కు బానిసలు అయితే ఆ వ్యక్తితో పాటుగా ఆ కుటుంబం కూడా నాశనం అవుతుంది, చిన్నాభిన్నం అవుతుంది. ఆర్థికంగా అప్పులపాలు అవ్వడంతో పాటుగా అనారోగ్యాల పాలవుతారు. డ్రగ్స్ అలవాటు ఉన్న వ్యక్తులకు సమాజంలో గౌరవం ఉండదు. ఏ విదంగా చూసినా మాదకద్రవ్యాలతో అన్ని నష్టాలు ఉంటాయి. అందుకే అందరు కూడా వాటికి దూరంగా ఉండాలి. మనకు తెలిసిన వారు ఎవరైనా డ్రగ్స్ వాడుతుంటే వారికి అవగాహన కల్పించే బాద్యత మన అందరి పై ఉందన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ 2కే రన్‌ను జెండా ఊపి ప్రారంభించి, బ్లాక్ గ్రౌండ్ నుండి ఏం ఆర్ పి చౌరస్తా వరకు 2కే రన్ నిర్వహించారు. మాదక ద్రవ్యాల వినియోగం వ్యక్తి, కుటుంబం, సమాజంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యాసంస్థలు మరియు సంబంధిత శాఖలు సమన్వయంతో అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా ఎస్పి స్నేహ మెహర, అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అధికారులు మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై వివరించి, వాటి నివారణకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను తెలియజేశారు. ఈ సందర్బంగా నిన్న నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన వారికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య, జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ స్నేహా మెహ్రా, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఉమా శంకర్ ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజు గుట్టురు మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య, వైస చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్, మున్సిపల్ కమిషనర్ విక్రం సింహా రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# పగిలిన రేకులు తాళాలు లేని తలుపులు !

**మొదటి పేజీ తరువాయి...**

అది పనికిరాని భవనంగా మారిపోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**ఇళ్ల రేకులు పగిలితే వెంటనే స్పందన... ప్రజాధనం శిథిలమైతే మౌనమా..?**

కోతుల కారణంగా కార్మికుల ఇళ్లపై రేకులు దెబ్బతిన్నప్పుడు వెంటనే స్పందించే అధికారులు, లక్షల రూపాయల విలువైన మినరల్ వాటర్ ప్లాంట్ పూర్తిగా శిథిలమవుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ ఆస్తి కూడా సింగరేణి కార్మికుల శ్రమతో సమకూరిన ప్రజాధనమే కాదా అని నిలదీస్తున్నారు.

**రక్షణ లేకపోతే దొంగతనాలకు అవకాశం**

ప్లాంట్‌కు భద్రత లేకపోవడంతో అక్కడి సామగ్రి చోరీకి గురయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఉపాధి అవకాశాలు లేక కొందరు యువకులు



మాదకద్రవ్యాల వైపు మళ్లుతున్న తరుణంలో ఇలాంటి నిర్లక్ష్యంగా వదిలేసిన ప్రభుత్వ ఆస్తులు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

**జవాబు చెప్పేది ఎవరు..?**

ప్రజల డబ్బుతో నిర్మించిన ఆస్తి నాశనమవుతుంటే దానికి బాధ్యత ఎవరు వహిస్తారు? నిర్వహణలో విఫలమైన అధికారులపై చర్యలు ఉంటాయా? లేక ప్రజాధనం ఇలా శిథిలాల్లో కలిసిపోవడాన్ని చూస్తూ ఉండిపోతారా? అనే ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి.రామవరం పరిరక్షణ కమిటీ, స్థానిక ప్రజలు పంజాబ్‌గడ్డ మినరల్ వాటర్ ప్లాంట్‌ను వెంటనే మరమ్మతులు చేసి తిరిగి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, నిర్లక్ష్యానికి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సింగరేణి యాజమాన్యం, ప్రజాప్రతినిధులను డిమాండ్ చేస్తున్నారు.



# సీఎం సభ సజావుగా సాగేలా పటిష్ట చర్యలు

**మొదటి పేజీ తరువాయి...**

13006 కోట్ల రూపాయల హ్యాం రోడ్ల శంకుస్థాపన పైలాన్ ను పరిశీలించారు. ముందుగా ఎన్జీ కళాశాల మైదానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరుకానున్న భారీ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా బహిరంగ సభకు హాజరయ్యే ప్రజలను ఉద్దేశించి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రసంగించే సభా వేదిక, అలాగే సభకు హాజరయ్యే ప్రజల కోసం చేసిన ఏర్పాట్లు, టెంట్లు, జర్మన్ హాంగర్స్, లైటింగ్, సౌండ్, ఎల్ఈడి, బ్యారికేడింగ్, ఇలా ఒక్కో అంశాన్ని సంబంధిత అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఏర్పాట్లు అన్ని పకడ్బందీగా ఉండాలని, ఎక్కడ లోటు జరగకుండా చూసుకోవాలని ,ముఖ్యమంత్రి నల్గొండ జిల్లాలో అడుగుపెట్టినప్పటి నుండి తిరిగి వెళ్ళిపోయే వరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పర్యటన మొత్తం సవ్యంగా సాగేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. కాగా ఎన్జీ కళాశాల మైదానంలో ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రసంగించే బహిరంగ వేదిక ,దానికి ఎదురుగా ప్రజలు ఆసీనులయ్యేందుకు కుర్చీలు, వర్షం వచ్చినా తట్టుకునేలా జర్మన్ హాంగర్స్ తోటెంట్ల ఏర్పాట్లు జరుగుతున్నాయి. అదేవిధంగా వేదిక ఎడమవైపున వైపున కూడా టెంట్లు వేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్జీ కళాశాల మైదానం చేరుకున్న వెంటనే రెండువైపులా ఉండే ప్రజలకు అభివాదం చేసే విధంగా గ్రౌండ్లో ఇదివరకే ఉన్న కాంక్రీట్ వేదికను కూడా సిద్ధం చేయాలని, అక్కడినుండి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు అభివాదం చేసేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకుగాను ముఖ్యమంత్రి ర్యాంప్ లేదా వాహనం ద్వారా అక్కడికి వచ్చేలా ఏర్పాటు చేయాలని, గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని చెప్పారు. ముఖ్యమంత్రి సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు కల్పించాలని ఆయన జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవర్ లను ఆదేశించారు. ఈ సందర్భంగా వికాస్ రాజ్ జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వివరాలు కూడా ఎస్పీ ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన జిల్లా కలెక్టర్, ఎస్పీ, జిల్లా అధికారులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి కనగల్ మార్కెట్ యార్డు సమీపంలో ఆవిష్కరించనున్న హ్యాంరోడ్ల పైలాన్ ను పరిశీలించారు. పైలాన్ కు వినియోగించే రంగులు, సుందరీకరణ పనులు అన్నింటి గురించి ఆర్ అండ్ బి అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని చెప్పారు. పక్కనే ఉన్న హెలిప్యాడ్ ను కూడా ఆయన పరిశీలించారు.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవర్ ,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, ఆర్ అండ్ బి,హ్యాం రోడ్ల సీఈ వి. వెంకటేశ్వర రావు, రోడ్లు భవనాల సిఈ రాజేశ్వర్ రెడ్డి ,ఎస్ ఈ శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ ఇంజనీరు గణేష్ ,డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ వాణి, సంబంధిత జిల్లా అధికారులు, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, పంచాయతీరాజ్ అధికారులు ఉన్నారు.

# మైనరూ....తగ్గాలి జోరు

**ఫ్రీ హ్యాండ్ ఇస్తున్న తల్లి తండ్రులు**

**రోడ్లపై స్పోర్ట్స్ బైకులతో విన్యాసాలు**



**వలిగొండ/ అక్షిత న్యూస్:** వయసేమో 16.. చేతిలో రూ. లక్షల ఖరీదైన బైక్. ఇంకేముంది రయ్ రయ్ అంటూ రోడ్లపై సర్కస్ ఫీట్లు. కట్ చేస్తే ఒకరి ప్రాణం గాలిలో కలిసిపోయింది. మైనర్ల వాహనాల డ్రైవింగ్ను కంట్రోల్ చేయడంలో వారి తల్లిదండ్రులు, పోలీసులు విఫలం అవుతున్నారన్న టాక్ వినిపిస్తోంది. మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరం అని నామమాత్రానికే చెప్తున్నారని, కట్టడి చేయడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలం అవుతుందన్న ప్రచారం సాగుతోంది.వలిగొండ పట్టణంతో పాటు శివారు ప్రాంతాల్లో మైనర్ డ్రైవింగ్, సర్కస్ విన్యాసాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. వచ్చి రాని డ్రైవింగ్ తో రోడ్లపైకి వెళ్లి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. విపరీతమైన శబ్దాలు కలిగిన వాహనాలతో న్యూసెన్స్ క్రియేట్ చేస్తున్నారు. మందలించాల్సిన తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహిస్తున్నారు. కఠిన చర్యలు తీసుకోవాల్సిన ఇలాంటి క్రమంలో మైనర్ డ్రైవింగ్ కట్టడి చేయడం ఎలా అని పలువురు ప్రశ్నిస్తున్నారు.



**ఫ్రీ హ్యాండ్ ఇస్తున్న తల్లిదండ్రులు**

పిల్లలపై అతి ప్రేమ, స్టేటస్ కోసం రూ.లక్షలు పోసి స్పోర్ట్స్ బైకులు కొనిస్తున్నారు కొందరు తల్లిదండ్ర లు. బాగా చదివితే బైక్ కొనిస్తామని ఊరిస్తున్నారు. 18 ఏళ్లు నిండకుండా, లైసెన్స్ లేకుండా వాహనం ఇవ్వడం నేరమని తెలిసినా పట్టించుకోవడం లేదు. మోటార్ వాహన చట్టం ప్రకారం మైనరు వాహనం ఇస్తే యజమాని అంటే తల్లిదండ్రులకే రూ.25 వేలు జరిమానా. 3 ఏళ్ల జైలు శిక్ష పడుతుంది. వాహన రిజిస్ట్రేషన్ కూడా ఏడాది పాటు రద్దు అవుతుంది. అయినా భయం లేకుండా ఫ్రీ హ్యాండ్ ఇవ్వడం గమనార్హం.

**స్పోర్ట్స్ బైకులతో విన్యాసాలు**

వలిగొండ పట్టణంలో సాయంత్రం అయిందంటే చాలు.. స్పోర్ట్స్ బైకుల హవా మొదలవుతుంది. సైలెన్సర్లు మార్చి విపరీతమైన శబ్దాలతో, వీలింగ్, త్రిబుల్ రైడింగ్ చేస్తూ న్యూసెన్స్ క్రియేట్ చేస్తున్నారు. ప్రధాన రోడ్లు, కాలేజీ పరిసరాలు వీరికి సర్కస్ మైదానాలుగా మారాయి. దీంతో సాధారణ ప్రజలు, వృద్ధులు, మహిళలు రోడ్డు రోడ్లపై దాటాలంటేనే భయపడుతున్నారు. వీరి నిర్లక్ష్య డ్రైవింగ్ వల్ల ఎప్పుడు ఎవరికి ప్రమాదం ముంచుకొస్తుందో. తెలియని పరిస్థితి నెలకొంది.

# హరితహార మొక్కలు నాటేందుకు పాదులు తీయండి

**వర్షాలు పడిన వెంటనే హరితహారం మొక్కలు నాటాలి**

**రాంపూర్ గ్రామం ఉపసర్పంచ్ గుద్దటి కృష్ణయ్య**



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** వర్షాలు పడిన వెంటనే హరితహారం మొక్కలు నాటడానికి సిద్ధంగా గోతీలు తీయాలని రాంపూర్ గ్రామం ఉపసర్పంచ్ గుద్దటి కృష్ణయ్య కూలీలకు సూచించారు. శుక్రవారం రాంపూర్ గేటు సమీపంలో తెలకపల్లి లింగాల రహదారికి ఇరువైపులా హరితహారం మొక్కలు నాటేందుకు గోతీలు తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు కూడా ఉపాధి హామీ పనిలో పాల్గొనాలని సూచించారు. ఈ ఏడాది ఉపాధి పనిలో పాల్గొనకుంటే వచ్చే ఏడాది పనిలో పాల్గొనడానికి అవకాశం ఉండదని తెలిపారు. గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు కూడా ఉపాధి హామీ పనిలో పాల్గొనాలని సూచించారు. నేడు గురువారం లాస్ట్ రోజు కనుక అందరు కూడా ఉపాధి హామీ పనిలో పాల్గొనడానికి సహకరించాలని కోరారు. శుక్రవారం పనిలో పాల్గొనాలంటే గురువారం మీ యొక్క జాబ్ కార్డు నెంబర్ రాసి ఈజీఎస్ కార్యాలయం పంపాలని పంపిస్తే మీ యొక్క పేరు వస్తుందని కూలీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బాలేశ్వరమ్మ. మన్నమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి

**మరింత అభివృద్ధికి సహకరించాలి**



**భీమదేవరపల్లి, అక్షిత ప్రతినిధి;** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పని చేస్తూ పార్టీని మరింత అభివృద్ధి చేసేలా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ భీమదేవరపల్లి మండల శాఖ నూతన అధ్యక్షులు పోచంపల్లి రాజిరెడ్డి ఉన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ముల్కనూర్ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం గ్రామ గ్రామాన సమావేశాలు ఏర్పాటు చేస్తూ ముందుకు వెళ్లనున్నట్లు తెలిపారు. బీసీ సంక్షేమం, రవాణాశాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ చొరవతో అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. కార్యకర్తలకు నాయకులు అందుబాటులో ఉండేందుకు ముల్కనూర్ లో పార్టీ కార్యాలయం త్వరలోనే ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రత్యేక ఓటర్ సవరణపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం కార్యకర్తలు నూతన అధ్యక్షులు రాజిరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఆదరి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు చిట్టంపల్లి ఐలయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జక్కుల అనిల్ యాదవ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు స్వరూప, సర్పంచులు వెంకన్న, శ్రవణ్, గజ్జల సృజన రమేష్, మాజీ వైస్ ఎంపీపీ ఎర్రా ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు స్రవంతి, మొండయ్య నాయకులు ప్రకాష్, గుడి కందుల రాజు, నరేందర్ గౌడ్, గట్టు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి పండుగ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**తిరుమలగిరి , అక్షిత ప్రతినిధి :** తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని నందాపురం గ్రామంలో జరుగుతున్న బొడ్రాయి పునః ప్రతిష్టాపన మహోత్సవానికి హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ మరియు తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోవిందమ్మ రవీందర్ మాజీ ఎంపిపి కొమ్మినేని సతీష్ కుమార్,మున్సిపల్ కౌన్సిలర్లు జ్యోతి నరోతం రెడ్డి, సోమలక్ష్మీ నరేష్,గీతా బాబు,యాకుబ్ నాయక్,త్రిశూల్,మల్లయ్య,లక్ష్మీ యాదగిరి,బర్ల వెంకన్న, నాయకులు భాస్కర్,లింగారెడ్డి,దామెర వెంకన్న,మధు,నానిశ్రీను, యాకుబ్ నాయక్, సురేందర్, వీరయ్య, లింగమల్లు,సోమ్మల్లు,మల్లయ్య, అరవింద్, పరమేశ్,గణేష్ గ్రామస్తులు వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ అన్ స్పెంట్ బడ్జెట్‌లో ఎస్‌ఓల అక్రమాలు

**బందు గణాలు, అకౌంటెంట్‌ల పేర్ల మీద పీపీఏలు**

**లక్షలాది రూపాయలతో హైదరాబాద్‌లో నాసిరకం వస్తువుల కొనుగోళ్లు**

**సమాచారహక్కు చట్టం తో వెలుగులోకి**



**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని కేజీబీవీ పాఠశాలలో అక్రమాలు జరిగాయని సమాచార హక్కు చట్ట కార్యకర్త కుసుమ రామకృష్ణ ఆరోపించారు..లక్షలాది రూపాయల ప్రభుత్వ ధనాన్ని కొందరు ఎస్ఓ లు దుర్వినియోగం చేశారని మండిపడ్డారు..

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉన్నా కేజీబీవీ పాఠశాలల్లో మిగిలిన బడ్జెట్ లో పాఠశాలకు అవసరమైన వస్తువులు కొనుగోలు చేయాలని రాష్ట్ర డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేయగా ఇదే అదునుగా భావించి కేజీబీవీ ఎస్ఓ లు అప్పటి ఫైనాన్సియల్ అకౌటింగ్ ఆఫీసర్ తో కుమ్మకై వివిధ రకాల బిల్లులు పెట్టి ఆ బిల్లులకి సంబందించిన పీపీఏ లు వారి బంధువులు, వారికి తెలిసిన వారిపై, పాఠశాల అకౌంటెంట్ పై బిల్లులు చేసి లక్షలాది రూపాయలు తీసుకున్నారు అని రామకృష్ణ ఆరోపించారు. కేజీబీవీలో అన్ స్పెంట్ బడ్జెట్ పై సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేయగా నాకు సమాచారం అందించడం లో తప్పు దారి పట్టించినప్పటికి నాకు సమాచార హక్కు చట్టం పై ఉన్నా అవగాహనా తో పూర్తి సమాచారం తీసుకున్నానని అన్నారు..దీంతో లక్షలాది రూపాయల అక్రమాలు బయటకు వచ్చాయన్నారు. పాఠశాలకు సంబందించిన బీరువాలు , టేబుల్స్, ఫైర్స్ వివిధ రకాల వస్తువులు మన జిల్లాలో అందుబాటులో ఉన్నప్పటికీ మన జిల్లా కేజీబీవీ ఎస్ఓ లు హైదరాబాద్ లో ఉన్నా షాప్ ల వారితో ఒప్పందం కుదుర్చుకొని ఎక్కువ ధరలకు నాణ్యత లేని వస్తువులు కొనుగోలు చేసి షాప్ వారి పేరు మీద పీపీఏ లు చేసి వారి వద్ద నుండి కమిషన్స్ తీసుకున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయం పై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి కేజీబీవీ ఎస్ఓ ల పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని రామకృష్ణ విజ్ఞప్తి చేసారు..

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక



# ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా నిరుపేదల ఇండ్ల నిర్మాణాలకు సిమెంట్ పంపిణీ



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్మిస్తున్న పూర్తి ఇండ్లు,అసంపూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా రాంపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబాలకు చెందిన 1. అల్వాల ఈశ్వరమ్మ భర్త యాదయ్య, 2. దుర్గాపురం పెద్ద మల్లయ్య తండ్రీ కిష్టయ్య, 3. కాకి యాదయ్య తండ్రి కిష్టయ్య(ఇప్పపాడు లక్ష్మమ్మ)ల అసంపూర్తి ఇంటి నిర్మాణానికి బిఆర్ఎస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,తలకొండపల్లి మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ గారు తమ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మంగళవారం గ్రామ బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో సిమెంట్ బ్యాగులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సిమెంటు సహాయం పొందిన నిరుపేద కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ అన్న కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల-శ్రీశైలం యాదవ్ ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు గారు,మాజీ ఎంపిటిసి కటికెల భీమమ్మ-యాదయ్య మాజీ వార్డు సభ్యులు మీసాల ఆంజనేయులు యువ నాయకులు రొయ్యల రమేష్,తిక్కల మహేష్,జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్‌లో పారిశుద్ధ్యంపై తీవ్ర నిర్లక్ష్యం..!

## రామన్నపేట కాలనీలో చెత్తతో నిండిన మురుగు కాలువలు

## దోమల బెడదతో ప్రజల ఆందోళన



**మహబూబాబాద్, అక్షిత బ్యూరో:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని 17వ వార్డు రామన్నపేట కాలనీలో పారిశుద్ధ్య నిర్వహణపై తీవ్ర నిర్లక్ష్యం నెలకొన్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. నెలల తరబడి మురుగు కాలువలను శుభ్రం చేయకపోవడంతో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయి మురుగు నీటి ప్రవాహం పూర్తిగా నిలిచిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలువల్లో మురుగు నీరు నిల్వ ఉండటంతో దుర్వాసన వెదజల్లడమే కాకుండా దోమలు విపరీతంగా పెరిగి చిన్నారులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాలనీవాసులు తెలిపారు. సాయంత్రం వేళల్లో దోమల బెడద మరింత ఎక్కువగా ఉండడంతో ప్రజలు ఇళ్ల బయటకు రావడానికి కూడా ఇబ్బంది పడుతున్న పరిస్థితి నెలకొన్నట్లు పేర్కొన్నారు. ఈ సమస్యపై పలుమార్లు సంబంధిత మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపించారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో నిల్వ ఉన్న మురుగు నీటితో డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి మురుగు కాలువలను శుభ్రం చేయడంతో పాటు పేరుకుపోయిన చెత్తను తొలగించి, దోమల నివారణ చర్యలు చేపట్టాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు మున్సిపల్ అధికారులను విజ్ఞప్తి చేశారు.

# అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది..

## ప్రజలకు జవాబుదారీగా పనిచేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం..

## 58వ డివిజన్‌లో రూ.1.28 కోట్లతో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని..



**కాజిపేట్, అక్షిత ప్రతినిధి :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తూ ప్రతి కాలనీ, ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.




శుక్రవారం హనుమకొండలోని 58వ డివిజన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీ సౌత్, శ్రీనగర్ కాలనీ నార్త్, కేయూ కాలనీ, రాఘవేంద్ర నగర్ ఫేజ్-2, వెంకటేశ్వర టెంపుల్ పరిసరాలు, శ్యామల దుర్గాదాస్ కాలనీలలో సుమారు రూ. 1.28 కోట్ల వ్యయంతో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ, గతంలో ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న మౌలిక వసతుల సమస్యలను ప్రజా ప్రభుత్వం ఒక్కొక్కటిగా పరిష్కరిస్తోందన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం, పారిశుద్ధ్య వాతావరణం కల్పించేందుకు ప్రతి కాలనీలో అవసరమైన రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను చేపడుతున్నామని తెలిపారు. అభివృద్ధి అనేది కేవలం మాటల్లో కాకుండా ప్రతి ప్రాంతంలో కనిపించేలా పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో మౌలిక వసతుల కల్పన, తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామని, ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అవసరమైన అన్ని సౌకర్యాలను అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, డివిజన్ నాయకులు, అధికారులు, ఇంజినీరింగ్ శాఖ సిబ్బంది, కాలనీవాసులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# ఫీజుల పేరిట దోపిడీ.. ప్రైవేట్ స్కూళ్లపై విచారణ జరపాలి

## కలెక్టర్, ఐటీడీఏ పీవోకు రేణుక అక్షర మహిళా మండలి విజ్ఞప్తి



**భద్రాద్రి కొత్తగూడెం /అక్షిత బ్యూరో:** మణుగూరు ఏజెన్సీ ప్రాంతంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులపై అధిక ఆర్థిక భారం మోపుతున్నాయని రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ ఆరోపించారు. అధిక ఫీజులతో పాటు పుస్తకాలు, యూనిఫాంలు, షూస్, బ్యాగులు తదితర విద్యా సామగ్రిని కూడా పాఠశాలల ద్వారానే కొనుగోలు చేయాలని బలవంతం చేస్తూ తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు.శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, భారీ ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం లేదని, అయితే ప్రచార కరపత్రాల్లో అత్యాధునిక సౌకర్యాలు ఉన్నట్లు చూపించి తల్లిదండ్రులను, అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించిన యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతంలోని పేద, గిరిజన కుటుంబాల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్వయంగా జోక్యం చేసుకుని ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, అక్రమ ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.విద్య సేవగా ఉండాలని, వ్యాపారంగా మారకూడదని పేర్కొన్న ఆమె, విద్యార్థుల భవిష్యత్తును పెట్టుబడిగా మార్చుకుని తల్లిదండ్రులను దోచుకునే విద్యా సంస్థలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని విజ్ఞప్తి చేశారు.విద్యార్థుల నుంచి ఫీజులతో పాటు వివిధ కార్యక్రమాల పేరుతో అదనపు వసూళ్లు చేస్తున్న యాజమాన్యాలపై వెంటనే చర్యలు తీసుకోకపోతే రేణుక అక్షర మహిళా మండలి ఆధ్వర్యంలో విద్యాశాఖ కార్యాలయం ఎదుట దశలవారీ ఆందోళనలు, ధర్నాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎండి షబానా, బొడ్డు సౌజన్య, కన్నాపురం వసంత, రెడ్డిబోయిన రేణుక, కన్నాపురం శైలజ, దేరంగుల సుజాత, బాడిష పార్వతి, లక్కింశెట్టి హేమలత తదితరులు పాల్గొన్నారు.

# హైదరనగర్ మొహర్రం వేడుకలలో పాల్గొన్న పిఎసి చైర్మన్ గాంధీ, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస రావు



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హైదర్ నగర్ లో జరిగిన మొహర్రం వేడుకలలో తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న పి ఎ సి చైర్మన్ అరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ఇస్లామిక్ క్యాలెండర్‌లో మొదటి పవిత్ర మాసం మరియు ముస్లింల నూతన సంవత్సర ఆరంభం. ఇది కేవలం పండుగ మాత్రమే కాదు, మహమ్మద్ ప్రవక్త మనవడైన హజరత్ ఇమామ్ హుసైన్, ఆయన కుటుంబ సభ్యుల త్యాగాలను మరియు ధర్మ పోరాటాన్ని స్మరించుకుంటూ (సంతాప దినాలుగా) జరుపుకునే ఒక ముఖ్యమైన మాసం.మొహర్రం పండుగ అని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిదంగా మొహర్రాన్ని "పీర్ల పండుగ" అని కూడా పిలుస్తారు.త్యాగాల స్మరణ: కర్బలా యుద్ధంలో అమరులైన ఇమామ్ హుసైన్, ఇతర వీరులకు ప్రతీకగా హస్తాకృతి కలిగిన "పీర్లను" అలంకరించి, భక్తిశ్రద్ధలతో ఊరేగింపులు నిర్వహిస్తారు.ఆషూరా (10వ రోజు): మొహర్రం నెలలో పదవ రోజును "ఆషూరా" అంటారు. ఇది చాలా పవిత్రమైన రోజు. షియా ముస్లింలు ఈ రోజున సంతాప ఊరేగింపులు నిర్వహిస్తూ, మాతం (ఛాతీని బాదుకుంటూ విచారం వ్యక్తం చేయడం) జరుపుకుంటారు అని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్, పోతుల రాజేందర్,చాట్ల రవి,రాజి రెడ్డి,షరీఫ్,యాసిన్, నిఖిల్, హమీద్, ఫసి, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం నిర్మాణంలో
# యువత ముందుకు రావాలి

## వరంగల్ సిపి



**వరంగల్, అక్షిత బ్యూరో:** డ్రగ్స్ రహిత సమాజం నిర్మాణం కోసం యువత ముందుకు రావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. ప్రపంచ మాదరద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకోని సెంట్రల్ జోన్ పోలీసుల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2కె పరుగును వరంగల్ పోలీస్ కమిషనర్ ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, కుడా చైర్మన్‌తో కలసి ప్రారంభించారు. ట్రై సిటి పరిధిలోని యువత విద్యార్థులు పాల్గొన్న ఈ పరుగు వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయము నుండి సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానం వరకు కోనసాగింది. ఈ పరుగులో ప్రతిభ కబరిచిన యువతకు ముఖ్య అతిధిల చేతుల మీదుగా పతకాలు, సర్టిఫికేట్లను అందజేశారు.

ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిధి వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల సంబంధించి ప్రస్తుత సమాజంలో పెద్ద సమస్యగా మారిందని, యువత, విద్యార్థులు మాదకద్రవ్యాల జోలికి పోవద్దని, ఒక్కసారి వాటిని వినియోగించడం ద్వారా యువత



జీవితాలు అంధకారం మారుతాయని, ముఖ్యంగా మత్తు పదార్థాలను విక్రయాలు, వినియోగించడంలాంటి చర్యలకు పాల్పడి చిక్కుల్లో పడోద్దని, విద్యార్థులు కేవలం చదువులపైనే దృష్టి పెట్టాలని, అదే విధంగా యువత తమ ఉన్నంత లక్ష్య సాధనకై కృషి చేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, మాట్లాడుతూ యువత చేడు వ్యసనాలను దూరంగా వుంటూ ఆరోగ్యంతో వుండాలని, మత్తు పదార్థాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగివుండటంతో పాటు, ఇతరులకు అవగాహన కల్పించాలని తెలిపారు. మత్తు పదార్థాల నియంత్రణకై ఈగల్ ఫోర్స్ విభాగాన్ని చేయడమైనదని, ఎవరైన మాదకద్రవ్యాలు విక్రయించిన, వినియోగించిన తక్షణమే 1908 నంబర్‌కు సమాచారం అందించాలని, వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్. నాగరాజు తెలిపారు. హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ ఉజ్వల భవిష్యత్ వున్న యువత మత్తుకు దూరంగా వుండాలని, డ్రగ్స్‌కు బానిసలయ్య వారి కుటుంబాలు, ముఖ్యంగా తల్లులు అనుభవించే వేదన వర్ణనాతీతమని ఆవేదన వ్యక్తం చేసారు.

అనంతరం ఈ పరుగులో పాల్గోన్న యువత, విద్యార్థుల మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా సైనికుడిలా పనిచేస్తామని అంటు ప్రతిజ్ఞ చేయించడంతో పాటు ఈ కార్యక్రమానికి హజరయిన ముఖ్య అతిధిలు మాదకద్రవ్యాల నిర్మూలనకై "ఐయాం యాంటీ డ్రగ్స్ సోల్జర" సెల్ఫీ పాయింట్ ఫోటోలు దిగి యువతను స్ఫూర్తిగా నిలిచారు.

ఈ కార్యక్రమములో శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్ నాగరాజు, టిజీ ఎన్‌పిడిసిఎల్ యం.డి వరుణ్ రెడ్డి, వరంగల్, హన్మకొండ కలెక్టర్లు డా.సత్యశారద, చాహత్ బాజ్‌పాయి, కుడా చైర్మన్ ఇనగాల వెంట్రామిరెడ్డి, డిసిపిలు దార కవిత, అంకిత్‌కుమార్, అడిషినల్ కలెక్టర్ సంధ్యతో పాటు అడిషినల్ డిసిపిలు,ఎసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు,ఆర్.ఐలు, ఎస్.ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

## తిరుమలగిరిలో ఘనంగా 'యాంటీ డ్రగ్ అవేర్‌నెస్'

# 2కె రన్, భారీ ర్యాలీ..

### మత్తు పదార్థాల నిర్మూలనే ధ్యేయం: సీఐ డి. నాగేశ్వరరావు

**తిరుమలగిరి,అక్షిత ప్రతినిధి:** అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక అక్రమ రవాణా నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుమలగిరి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. మత్తు పదార్థాల రహిత సమాజ స్థాపనే ధ్యేయంగా చేపట్టిన ఈ 'యాంటీ డ్రగ్ అవేర్‌నెస్' కార్యక్రమంలో భాగంగా తిరుమలగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ (సి.ఐ) డి. నాగేశ్వరరావు వారి నేతృత్వంలో పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు కలిసి భారీ 2కె రన్ నిర్వహించారు.

ఈ 2కె రన్ తిరుమలగిరి ఎక్స్ రోడ్ జంక్షన్ నుండి ప్రారంభమై, పాత తిరుమలగిరి గ్రామం వరకు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. ఈ పరుగులో స్థానిక యువత, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు మరియు వివిధ రంగాల ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొని మత్తుకు వ్యతిరేకంగా అడుగులు వేశారు. అనంతరం తిరుమలగిరి ఎక్స్ రోడ్ జంక్షన్ వద్ద మాదకద్రవ్యాల వల్ల జరిగే నష్టాలపై ప్రజల్లో, ముఖ్యంగా యువతీయువకుల్లో చైతన్యం





నింపేందుకు భారీ బహిరంగ అవగాహన ర్యాలీ, సభను చేపట్టారు.

ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. నాగేశ్వరరావు మాట్లాడుతూ.. మత్తు పదార్థాల అలవాటు నవసమాజ నిర్మాణానికి పెద్ద శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

క్షణికానందం కోసం డ్రగ్స్ బారిన పడి యువత తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవడమే కాకుండా, కన్నవారి కలలను చిదిమేస్తూ కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారని హెచ్చరించారు.

డ్రగ్స్ మహమ్మారిని అంతమొందించడానికి కేవలం పోలీసుల చర్యలే సరిపోవని, ప్రతి పౌరుడు సామాజిక బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను, వారి స్నేహితులను నిరంతరం గమనిస్తూ ఉండాలని సూచించారు.

మీ ప్రాంతంలో ఎవరైనా డ్రగ్స్ విక్రయించినా, రవాణా చేసినా లేదా వినియోగిస్తున్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ "డ్రగ్స్ వద్దు - జీవితమే ముద్దు" అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ, అవగాహన ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ భారీ ర్యాలీలో పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, యువత మరియు మహిళలు భారీ సంఖ్యలో స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఇంటింటి కి ఎన్యూమరేషన్ ఫారంల పంపిణీ ప్రక్రియను పరిశీలించిన అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్





**దేవరకద్ర ,అక్షిత న్యూస్:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లో (ఎస్.ఐ.ఆర్ 20 26) లో భాగంగా జిల్లాలో శు క్రవారం వివిధ మండలంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పర్యటించి ఇంటింటి కి ఎన్యూమరేషన్ ఫారం ల పంపిణీ ప్రక్రియ ను పర్యవేక్షించారు భూత్పూర్ మండలం అమిస్తా పూర్ గ్రామంలో, దేవరకద్ర గ్రామం, మండలం, కౌకుంట్ల మండలం పుట్టపల్లి గ్రామం లో చిన్నచింతకుంట గ్రామం,మండలం, అడ్డాకల్ గ్రామం, మండలం, కోమిరెడ్డిపల్లి గ్రామం మూసాపేట్ మండలం కోమిరెడ్డిపల్లి గ్రామం లలో సర్ ఎన్యూమరేషన్ ఫారం ల పంపిణీ పరిశీలించి మండలాలలోని తహశీల్దార్ లు ,బి.ఎల్.ఓ లు సూపర్వైజర్లు తో చర్చించి సూచనలు చేశారు.

## ఏజెన్సీ ప్రాంతంలో మొబైల్ కోర్టు వ్యవస్థను వెంటనే ఏర్పాటు చేయాలి



**భద్రాచలం అక్షిత న్యూస్:** భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొడాలి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సున్నం రమేష్, సభ్యులు కుంచాల రవి, రమేష్, కోరస నరేష్ నేతృత్వంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వగృహం గండుగలపల్లిలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి జి.ఓ. ఎం.ఎస్. నెం. 70ను రద్దు చేసి, భద్రాచలం డివిజన్ ఏజెన్సీ ప్రాంతంలో మొబైల్ కోర్టు వ్యవస్థను వెంటనే పునరుద్ధరించాలని మంత్రికి పలు అంశాలతో కూడిన మెమొరండాన్ని శుక్రవారం అందజేశారు.

నేపథ్యంలో వారు మాట్లాడుతూ,ప్రభుత్వం గతంలో జి.ఓ. ఎం.ఎస్. నెం. 406 ద్వారా ఏజెన్సీ మండలాల ప్రజలకు సత్వర, సులభ న్యాయం అందించాలనే లక్ష్యంతో మొబైల్ కోర్టు వ్యవస్థను ప్రవేశపెట్టిందని, ఈ విధానం వల్ల ఏజెన్సీ ప్రాంతంలోని సివిల్ కేసులు వేగంగా పరిష్కారమై మారుమూల గిరిజన ప్రాంత ప్రజలకు న్యాయం అందుబాటులోకి వచ్చిందని మంత్రికి వివరించారు.

అలాగే, మొబైల్ కోర్టు ఏర్పాటుకు ముందు దాదాపు 30 సంవత్సరాల పాటు ఆర్‌డీఓలు తమ పరిపాలనా బాధ్యతలతో పాటు న్యాయపరమైన బాధ్యతలను కూడా నిర్వహించాల్సి రావడంతో, ఏజెన్సీ కోర్టుల నిర్వహణ సమర్థవంతంగా సాగడం కష్టసాధ్యమైందని తెలిపారు. ఈ పరిస్థితులను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం జి.ఓ. ఎం.ఎస్. నెం. 406 జారీ చేసి మొబైల్ కోర్టు వ్యవస్థను అమలు చేసిందని గుర్తు చేశారు.

జి.ఓ. నెం. 70 కారణంగా మొబైల్ కోర్టు వ్యవస్థ నిలిచిపోవడంతో ఏజెన్సీ ప్రాంత ప్రజలు మళ్లీ న్యాయ సేవల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఆ జి.ఓ.ను రద్దు చేసి, మొబైల్ కోర్టు వ్యవస్థను వెంటనే పునరుద్ధరించాలని భద్రాచలం బార్ అసోసియేషన్ తరఫున మంత్రివర్యులను విజ్ఞప్తి చేశారు.

## భద్రాద్రి రామున్ని దర్శించుకున్న బీజేపీ ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజి రెడ్డి





**భద్రాచలం, అక్షిత న్యూస్:** భారతీయ జనతా పార్టీ మెదక్, నిజామాబాద్,ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి సభ్యులు చిన్నమైల్ అంజి రెడ్డి శుక్రవారం ఉదయం భద్రాద్రి రాముని దర్శించుకున్నారు.. ఈ సందర్భంగా బిజెపి పార్టీ నాయకులు పుష్పగుచ్చాలు అందజేస్తూ స్వాగతం పలికారు. తర్వాత ఆలయ సంప్రదాయాలతో అర్చకులు వేదాశీర్వచనం అందించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం, ఆయన సారపాకలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని రాష్ట్ర రాజకీయాలు, ప్రజా సమస్యలు, పట్టభద్రుల సంక్షేమం, విద్య, ఉపాధి అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు కుంజా ధర్మా, రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి కుంజా సంతోష్, నాయకులు నిడదవోలు నాగబాబు, బోడ సత్యనారాయణ, ట్రిపుల్ ఎక్స్ చక్రవర్తి, పాండు రంగాచారి తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ల పితామహుడు ఛత్రపతి సాహు మహారాజ్ జయంతి వేడుకలు



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** రిజర్వేషన్ల పితామహుడు, సామాజిక న్యాయానికి మార్గదర్శకుడు ఛత్రపతి సాహు మహారాజ్ జయంతిని కొత్తకోటలో బీసీ కులాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ కులాల ఐక్య వేదిక కన్వీనర్ గౌనికాడి రాములు యాదవ్ మాట్లాడుతూ, ఛత్రపతి సాహు మహారాజ్ వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అమలు చేసి భారతదేశంలో సామాజిక న్యాయానికి బలమైన పునాది వేశారని అన్నారు. అందుకే ఆయనను రిజర్వేషన్ల పితామహుడు గా దేశం గౌరవంగా స్మరిస్తోందని పేర్కొన్నారు.

సమాజంలోని అణగారిన, వెనుకబడిన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడమే సాహు మహారాజ్ ఆశయమని, ఆయన చూపిన బాటలో నడుస్తూ సామాజిక సమానత్వాన్ని సాధించాలని పిలుపునిచ్చారు.

అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఐక్య వేదిక నాయకులు కరాటే నబీ, కౌన్సిలర్ భరత్ భూషణ్, బీజేపీ సీనియర్ నాయకులు మిషేక్, వెంకటన్న గౌడ్, వడ్డే రాము, హన్మంత్ యాదవ్, కొత్త గంగాధర్ ముదిరాజ్, శివ శంకర్, విజయ్ కుమార్, హోటల్ కురుమూర్తి యాదవ్, శంకర్, సహదేవ్, వెంకటేష్, అభిమన్యు, శ్రీనివాస్ గౌడ్, రఫిక్, అలీ పాషా, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీ

### నియంత్రించడంలో జిల్లా విద్యాశాఖ విఫలమైందని తల్లిదండ్రుల ఆవేదన..




**జగిత్యాల అక్షితబ్యూరో:** ప్రైవేట్ స్కూళ్లలో విద్యాబుద్ధులు నేర్పాల్సింది పోయి.. వ్యాపారాలు మొదలయ్యాయి! జగిత్యాల జిల్లా లోని చాలా స్కూళ్లు ఇప్పుడు విద్యాసంస్థల కంటే ఎక్కువగా కమర్షియల్ కాంప్లెక్సులను తలపిస్తున్నాయి.

పుస్తకాల దగ్గర్నుంచి, పెన్నులు, బూట్లు, టై, బెల్టు, చివరకు స్కూల్ బ్యాగుల వరకు అంతా వాళ్లు చెప్పిన చోటే కొనాలనే నిబంధన పేరెంట్స్ కు చుక్కలు చూపిస్తోంది.

బయట మార్కెట్ ధర కంటే 3 నుంచి 4 రెట్లు ఎక్కువ ధర వసూలు చేస్తూ తల్లిదండ్రుల జేబులకు చిల్లులు పెడుతున్నారు. చిన్న పిల్లలకు కూడా అనవసరమైన పుస్తకాల భారాన్ని మోపుతూ, ఒక్కో కిట్‌కు రూ.15 వేల నుంచి రూ.25 వేల వరకు దండుకుంటున్నారు.

అధికారుల కళ్లు గప్పుతూ సాగుతున్న ఈ దందా పై ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంది?

స్కూళ్లలో ఈ వ్యాపారాలను ఎప్పుడు అరికడతారు? ఒక్కో విద్యార్థి నుంచి స్టేషనరీ కింద మూడు వేల నుంచి ఐదు వేల వరకు అక్రమంగా వసూలు చేస్తున్నారని తల్లిదండ్రుల ఆరోపణ. అన్ని ప్రైవేట్ స్కూళ్ల లోనూ ఇదే పరిస్థితి. ఎం.ఆర్.పి కంటే ఎక్కువ రేట్లకు పుస్తకాలు, యూనిఫామ్ లు మరియు స్కూల్ బ్యాగుల అమ్మకాలు. కొన్ని ప్రైవేట్ స్కూల్స్ లో విద్యార్థుల తల్లిదండ్రులను బలవంతంగా స్కూల్ యాజమాన్యం సూచించిన షాపుల నుంచే పుస్తకాలు, స్టేషనరీ సామగ్రి కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తున్నారు.

ప్రైవేట్ పాఠశాలల్లో కొనసాగుతున్న పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంలు, బ్యాగులు, షూస్ విక్రయాల దందా పై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి.. మార్కెట్‌లో లభించే పుస్తకాల కంటే 30 నుంచి 60 శాతం వరకు అధిక ధరలకు విక్రయిస్తూ తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నారు. పర్మిషన్ లేని ప్రైవేట్ పాఠశాలల పై కూడా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి..

ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు అమలు చేయకుండా ఇష్టానుసారంగా వసూళ్లు చేస్తున్న యాజమాన్యాలు, ఈ విషయాలన్ని తెలిసిన కూడా విద్యా శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని తల్లిదండ్రుల మండిపాటు. ప్రైవేట్ స్కూళ్ల దోపిడీపై ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రుల డిమాండ్.. అన్ని ప్రైవేట్ స్కూల్స్‌లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అక్రమ వసూళ్లు, పుస్తకాలు, యూనిఫాంల దందాను అరికట్టాలి..

ప్రైవేట్ పాఠశాలలు విద్యను అందించే కేంద్రాలుగా ఉండాలే గానీ వ్యాపార సంస్థలుగా మారకూడదని, విద్యను లాభార్జన సాధనంగా మార్చడం సమాజానికి హానికరం...

విద్యాశాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి, నాణ్యత లేని వస్తువులను అధిక ధరలకు అమ్ముతున్న స్కూళ్ల పై కఠిన చర్యలు తీసుకోవాలి.

## వైటిపిఎస్ లోని సిహెచ్, ఏహెచ్పి భాగాలను

# ప్రైవేటీకరణను విరమించుకోవాలి

### వైటీపీఎస్ ఉద్యోగ జేఏసీకి సిపిఐ సంపూర్ణ మద్దతు

### సిపిఐ నేత బంటు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** దామరచర్ల మండలం వీర్లపాలెం యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లోని యాష్ ప్లాంటు, కోల్ ప్లాంటు ప్రైవేటీకరణ టెండర్లను ఉపసంహరించుకుని స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు సిపిఐ దామరచర్ల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం దామరచర్ల మండల వీర్లపాలెం వైటిపిఎస్ మెయిన్ గేటు వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరసన ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా స్థానికులకు ఉద్యోగ కల్పించాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి పవర్ ప్లాంట్ లోని స్టేజి 1,2 యూనిట్లకు సంబంధించి ఆపరేషన్, మెయింటెనెన్స్, మెకానికల్, ఎలక్ట్రిక్ పనులను ఉద్యోగుల కొరతను సాకుగా చూపిస్తూ రానున్న మూడు సంవత్సరాల కాలానికి గాను ప్రైవేట్ కాంట్రాక్టర్లు అప్పగించేందుకు టెండర్లను ఆహ్వానించడం సమంజసం కాదన్నారు. ఈనెల 12 నుంచి 29 వరకు టెండర్ల గడువు ప్రకటించారని, విద్యుత్ సమస్యతో సతమతమవుతున్న తెలంగాణకు మిగులు విద్యుత్ రాష్ట్రంగా తీర్చిదిద్దాలని స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో గత ప్రభుత్వ హయాంలో సుమారు 35 వేల కోట్ల భారీ వ్యయంతో యాదాద్రి పవర్ స్టేషన్‌ను ప్రారంభించారన్నారు. నాలుగు యూనిట్లు సిఓడి చేయగా ప్రస్తుతం ఐదో యునిట్ పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మిగిలిన పనులను పూర్తిచేసి మొత్తం 4 యూనిట్లను ప్రారంభించగా ఒక్కొక్క యూనిట్ నుంచి ఎనిమిది వందల మెగావాట్ల చొప్పున నాలుగు యూనిట్ల ద్వారా 3200 మెగావాట్ల విద్యుత్ అందించే సామర్థ్యాన్ని సాధించిందన్నారు. దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ ప్లాంటును ప్రైవేటుపరం చేయడం పై వల్ల స్థానిక నిరుద్యోగ యువత ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ప్రైవేటీకరణను సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. చుట్టూ ఉన్న గ్రామాల ఇల్లు భూ నిర్వాసిత, ప్లాంట్ ప్రభావిత గ్రామాల యువకులు నిర్వాసితులు ఇప్పటికే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వం స్పందించలేదన్నారు.ఐప్లాంట్ నిర్వహణకు 4,000 మంది సిబ్బంది అవసరం ఉండగా 1,262 మంది మాత్రమే పని చేస్తున్నారన్నారు. దీంతో ఉత్పత్తి తీవ్ర ఆటంకం కలుగుతుందని విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమై రెండేళ్లు గడుస్తున్న ఉద్యోగాలు నియమించడంలో తాత్సారం చేస్తున్నారని భూ నిర్వాసితులకు సుమారు 500 మందికి మాత్రమే ఉద్యోగాలు కల్పించాలన్నా రు. స్థానికంగా 2000 మందికి ఉపాధి కల్పిస్తామన్న మాటలు ఇప్పటికీ అమలు చేయలేదన్నారు. ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించకపోగా ప్లాంట్‌ను ప్రైవేటికరించే ప్రయత్నాలను ఉపసంహరించుకోవా లని లేదంటే ప్రజలందరినీ సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాల నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్, సిపిఐ సీనియర్ నాయకులు జమ్ముల కోటయ్య, గజ్జల లక్ష్మినరసింహరెడ్డి, పెదపాక వెంకటేష్, పవన్, గాంధీ కాశయ్య, రమేష్, సత్యానందం సూర్యం, మహేష్ బాబు, రాము, రవినాయక్, కృపాకర్ పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక



## మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి

# అందరూ భాగస్వాములు కావాలి




**జడ్చర్ల, అక్షిత న్యూస్:** అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జడ్చర్ల పట్టణంలోని మినీ స్టేడియం, బీఆర్ఆర్ డిగ్రీ కళాశాల గ్రౌండ్స్‌లో జడ్చర్ల పోలీసుల ఆధ్వర్యంలో భారీ అవగాహన వాకథాన్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వాకర్స్, యువత, మహిళలు, అధికారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదకరమైన సామాజిక దుష్ప్రవర్తన అని తెలిపారు. తాత్కాలిక ఆనందం కోసం డ్రగ్స్ వైపు మళ్లే యువత తమ జీవితాలను, కుటుంబాల ఆశలను, సమాజ భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతున్నారని పేర్కొన్నారు. జడ్చర్ల పట్టణం వ్యాపార, విద్యా మరియు రవాణా పరంగా ముఖ్య కేంద్రంగా ఉండటంతో, దేశంలోని వివిధ ప్రాంతాల ప్రజలు ఇక్కడ నివసిస్తూ ఉంటారని, ఈ పరిస్థితుల్లో మాదకద్రవ్యాల వినియోగం మరియు అక్రమ రవాణాకు అవకాశాలు పెరిగే అవకాశం ఉందని ఎస్పీ హెచ్చరించారు.




ప్రత్యేకంగా విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని, వారి భవిష్యత్తు సురక్షితంగా ఉండేలా అందరూ బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.

డ్రగ్స్ వినియోగం వల్ల శారీరక, మానసిక, ఆర్థిక మరియు సామాజికంగా తీవ్రమైన నష్టాలు సంభవిస్తాయని తెలిపారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వ్యక్తి క్రమంగా కుటుంబానికి దూరమవడమే కాకుండా నేరప్రవృత్తి వైపు వెళ్లే ప్రమాదం కూడా ఉంటుందని అన్నారు.

మహబూబ్‌నగర్ జిల్లాను పూర్తిగా డ్రగ్-ఫ్రీ జిల్లాగా తీర్చిదిద్దడం పోలీసు శాఖ లక్ష్యమని, ఈ లక్ష్య సాధనలో విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు, స్వచ్ఛంద సంస్థలు మరియు ప్రజలందరి సహకారం అత్యంత అవసరమని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.

అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలనకు సంబంధించిన అవగాహన పోస్టర్లను ప్రదర్శించడం జరిగింది. తర్వాత సెల్ఫీ స్టాండ్ వద్ద విద్యార్థులు, అధికారులు, ప్రజలు ఫోటోలు దిగుతూ డ్రగ్స్ వ్యతిరేక సందేశాన్ని బలంగా చాటిచెప్పారు.

తదుపరి మినీ స్టేడియం నుండి నేతాజీ చౌరస్తా వరకు భారీ వాకథాన్ ర్యాలీ నిర్వహించబడింది. ర్యాలీ మొత్తం డ్రగ్స్ వ్యతిరేక నినాదాలతో సందడి చేసింది.

నేతాజీ చౌరస్తా వద్ద జిల్లా ఎస్పీ అందరితో కలిసి మాదకద్రవ్యాల వినియోగాన్ని దూరం పెట్టాలని, సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చేందుకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు.

అనంతరం మినీ స్టేడియంకు తిరిగి చేరుకున్న తర్వాత విద్యార్థులు, ప్రజలు మానవహారంగా నిలబడి మాదకద్రవ్యాల నిర్మూలనకు మద్దతుగా పలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, జడ్చర్ల టౌన్ ఇన్స్పెక్టర్ కమలాకర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కృష్ణ, సీసీఎస్ ఇన్స్పెక్టర్ నాగార్జున గౌడ్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, వాకింగ్ అసోసియేషన్ సభ్యులు, యోగా సభ్యులు, విద్యార్థులు, క్రికెట్ అసోసియేషన్ సభ్యులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

ఇంత పెద్ద స్థాయిలో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన జడ్చర్ల పోలీసు సిబ్బందిని పట్టణ ప్రజలు అభినందిస్తూ, పోలీసు శాఖ చేపడుతున్న డ్రగ్స్ వ్యతిరేక కార్యక్రమాలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.

## వర్కర్ కుటుంబ అండగా నిలిచిన అసోసియేషన్

**రూ.3,16,900లు అందజేత**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ పట్టణంలోని గోల్డ్ షాపులో వర్కర్ గా పని చేస్తున్న బొద్దుపల్లి భద్రయ్యాచారి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. అ మృతుని కుటుంబానికి మిర్యాలగూడ జ్యువెలర్స్ షాప్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 3,16,900 రూపాయలను మృతుని కుమార్తె లీనశ్రీ పేరుతో మిర్యాలగూడ హెడ్ పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ 18 సంవత్సరాల వరకు ఫిక్స్ డిపాజిట్ ను చేశారు. ఆ డిపాజిట్ బాండ్లను మృతుని భార్య ఉమాకు అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం హనుమాన్ సింగ్, మహేందర్, కోశాధికారి అచ్చి లింగం అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు వై జగన్, చొల్లేటి నరసింహాచారి, మధు, ఆనంద్, పందిరి వెంకటేశ్వర్లు, సొల్లేటి పరిపూర్ణ చారి, సైదాచారి, నరేందర్, లక్ష్మీనారాయణ, సత్తిపండు, రాము, మురలిసింగ్, బ్రహ్మం, నరసింహాచారి. రామచారి, శ్రీనివాస్ ఉన్నారు.

## ఓటర్ జాబితా సవరణ సరిగా జరిగే విధంగా చూడాలి

**నితిన్ నబిన్ బహిరంగ సభను విజయవంతం చేయాలి**

**బిజెపి మండల అధ్యక్షుడు నూనె అనిల్**



**రాయపర్తి అక్షిత ప్రతినిధి:** మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు నూనె అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో బీజేపీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొలుపుల శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 29న ఉమ్మడి వరంగల్ జిల్లాకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ రానున్న నేపథ్యంలో పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

అలాగే రాష్ట్రంలో కొనసాగుతున్న ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో బీఎల్ఏలు చురుకుగా పాల్గొని, ఒక వ్యక్తికి ఒకే ఓటు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రానికి, దేశానికి సంబంధం లేకుండా ఓటు హక్కు వినియోగిస్తున్న వారిని గుర్తించి, నిబంధనల ప్రకారం వారి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించే ప్రక్రియలో బీఎల్ఏలు కృషి చేయాలని అన్నారు.

సంస్థాగతంగా గ్రామాల్లోని ప్రతి బూత్‌లో బూత్ అధ్యక్షులు, బీఎల్ఏలు ఈ నెల రోజుల పాటు ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు గద్దం నరేందర్, మండల ప్రధాన కార్యదర్శులు మందపూరి రాజు, నిమ్మల అనిల్, యువ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్, యువ మోర్చా మండల అధ్యక్షుడు మంచాల సుమన్ యాదవ్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు గారె అశోక్, యువమోర్చా నాయకులు జక్కుల సందీప్, శివ, సిద్దు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రై డే-దోమల నివారణ

**అచ్చంపేట డివిజన్ ఉప మలేరియా అధికారి**

**డి. బిక్ లాల్**



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** దోమల వల్ల వచ్చే వ్యాధులు (మలేరియా, డెంగ్యూ మొదలైనవి) నివారించండి!

ప్రతి శుక్రవారం "డ్రై డే"గా పాటించండి -- ఇంటి లోపల, బయట నిలువ నీరు లేకుండా చూడండి. పాటించవలసిన ముఖ్య సూచనలు:

ఇంట్లో నిలువ నీరు ఉండకుండా చూసుకోవాలి. ఇంటిని శుభ్రంగా ఉంచాలి. పాత టైర్లు, కొబ్బరిచిప్పలు, పగిలిన సీసాలు, ప్లాస్టిక్ కప్పులు, టీ కప్పులు తొలగించాలి. వారానికి ఒకసారి నీటి డబ్బాలు, డ్రమ్ములు శుభ్రపరచాలి. కూలర్లు, ఫ్రిజ్, ఎ స్ లలో నీరు నిల్వ కాకుండా పరిశుభ్రంగా ఉంచాలి. కిటికీలు, డోర్లకు దోమల జాలీలు అమర్చుకోవాలి.పరిసరాల్లో నీటి గుంతలు పూడ్చాలి. పెద్ద నీటి నిల్వల్లో ఇంజనాయిల్/ఆయిల్ బాల్స్ వేయాలి. డోర్లు, వాష్‌రూమ్స్ మూలల్లో "హిట్ బ్లాక్" స్ప్రే వాడాలి. పిల్లలు మరియు పెద్దలు ఫుల్ స్లీవ్స్ దుస్తులు ధరించాలి. మస్కిటో రిపెలెంట్లు వాడాలి (కోయిల్స్, లిక్విడ్స్, క్రీములు).

**గుర్తుంచుకోండి:**

పైన ఇవ్వబడిన 9 అంశాలపై అప్రమత్తంగా ఉంటే ఎలాంటి రోగాలు రావని తెలియజేయడం జరిగింది సీజనల్ వ్యాధి పైన అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించడం జరిగినది వర్షాలు తగ్గుముఖం పడ్డాయి కాబట్టి సీజనల్ వ్యాధులు వచ్చేఅవకాశాలు ఉన్నాయని చెప్పడం జరిగింది

దోమలు కుట్టకుండా ఉండాలంటే, దోమలు పుట్టకుండా చేయాలి!" ఏ ఎల్ ఓ ఒ ఫీవర్ సర్వే ఒ మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది ప్రతి చెంచుపెంటలలో తిరిగి అవగాహన కల్పిస్తున్నారు

ప్రతి గ్రామంలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు డ్రైడే చేయాలని చెప్పడం జరిగింది

గ్రామాలలో దోమల బెడద ఎక్కువగా ఉండటం వలన గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారికి ఫాగింగ్ చేయించమని చెప్పడం జరిగింది.

# తీన్ రస్తా రింగ్‌ను తగ్గించే పనులకు శ్రీకారం

### ప్రమాదాలకు చెక్



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ చౌక్, తడకమళ్ల తీన్ రాస్తాలో నిర్మించిన రౌండ్ అలంకరణ ఇరుకుగా ఉందని తగ్గించే చర్యలు చేపట్టిన మునిసిపల్ చైర్మన్ చిలుకూరు సుధా బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశిడి శేఖర్ రెడ్డి, అధికారులు. స్థానిక తడకమళ్ళ చౌరస్తాలో తరచుగా అవుతున్న యాక్సిడెంట్లను దృష్టిలో ఉంచుకొని ప్రజల కోరిక మేరకు తీన్ రస్తా రింగును తగ్గిస్తున్నట్టు బాలకృష్ణ, శేఖర్ రెడ్డి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. అదేవిధంగా రాజీవ్ చౌక్ వద్ద రౌండ్ వల్ల ఇరుకుగా ఉందని రౌండ్ కొంత బాగాన్ని తగ్గించడంలో భాగంగా కొంతభాగంగా తొలగించి అలాగే ఉంచారు. అయితే ఇవన్నీ రాష్ట్రంలో, మునిసిపాలిటీ పాలకవర్గం చేసిన పనులు. అప్పటి ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులతో నిర్లక్ష్యం, ఒంటెద్దు పోకడకు విరుగుడుగా ఈ తతంగం సాగుతున్నట్టు తెలిసింది. ఇంకా మున్ముందు ఏమేమి జరగనుందో వేచి చూడాల్సిందే.

# కుటుంబ సభ్యులే కడతేర్చారు

### భార్య, కూతురు, అల్లుడు అరెస్ట్

### మర్డర్ కేసును చేధించిన పోలీసులు

### మీడియా సమావేశంలో నాగర్ కర్నూల్ డి.ఎస్.పి , బుర్రి శ్రీనివాసులు శ్రీనివాసులు




**నాగర్ కర్నూల్ , అక్షిత ప్రతినిధి:** నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం అవంచ గ్రామంలో ఈ నెల 23 న ఓ వ్యక్తి హత్యకు గురైన కేసును పోలీసులు చేదించారు.అందుకు సంబంధించిన వివరాలను శుక్రవారం నాగర్ కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాసులు మీడియా కు వివరాలు వెల్లడించారు. అవంచ గ్రామానికి అమ్మపల్లి యాదయ్య(50) కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అయన కూతుని మిడ్జిల్ మండలం బోయినపల్లి గ్రామానికి చెందిన ఆంజనేయులు కు ఇచ్చి విహాహం చేశారు.తనకు ఉన్న ఏకర నర (1.5) పొలం తన అల్లుడికి చెయ్యాలి అని తన భార్య అలివేల గత రెండు సంవత్సరాల నుండి ఒత్తిడి చేస్తుంది.అందుకు మృతుడు నిరాకరించాడు.తన భార్యకు అల్లుడితో అక్రమ సంభందం ఉంది అని తన భార్యతో తరచూ గొడవ పడుతూ ఉండేవాడు. ఈ క్రమంలో యాదయ్య (50) ను చంపితేనే భూమి అల్లుని పేరా చేయొచ్చు, రైతు బంధు డబ్బులు వస్తాయి అని ఎలాగైనా చంపాలని భార్య అలివేల, కూతురు పద్మ, అల్లుడు ఆంజనేయులు కలిసి పథకం రచించుకున్నారు. ఈనెల 23న తన భర్తతో గొడవ పెట్టుకుని కూతురుని అల్లుడ్ని ఇంటికి పిలిచింది. ముగ్గురు కలిసి యాదయ్య తో గొడవ పడ్డారు. అల్లుడు మామ గొంతుపట్టి గోడ కేసి కొట్టాడు. కిందపడగానే కూతురు రెండు కాళ్లు పట్టుకుంది. భార్య అక్కడే ఉన్న ఒక రాడ్డు తీసుకొని ఛాతిపై కొట్టి తన వృషణాలను గట్టిగా పిసికింది. మృతుడు అక్కడికక్కడే మరణించాడు. కూతురు అల్లుడు తిరిగి వారి ఊరికి వెళ్ళిపోయారు. మరుసటి రోజు తన భార్య ఏమీ తెలియనట్టు అనారోగ్యంతో మరణించాడని నమ్మించి అంత్యక్రియలు చేయబోయింది. ఈ క్రమంలో బంధువులు ఛాతిపై ఉన్న గాయాలు చూసి అనుమానం కలిగింది. వారి బంధువైన గడ్డమీది పరశురాములు మృతుని భార్యపై తిమ్మాజిపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు వారి స్టైల్లో మృతుని భార్యను విచారించగా తాను తన కూతురు అల్లుడు కలిసి హత్య చేశామని అంగీకరించింది. గురువారం ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ పత్రిక సమావేశంలో నాగర్ కర్నూల్ సిఐ అశోక్ రెడ్డి, తిమ్మాజిపేట ఎస్సై శ్రీనివాసరావు ఆ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆగస్టు 15 నాడు పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభం కావాలి

### మంత్రి తుమ్మల

### వేంసూరు మండల పరిధిలోని కల్లూరు గూడెంలో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ నిర్మాణపు పనుల పరిశీలన

### మంత్రితో పాటు పాల్గొన్న స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి,ఉన్నతాధికారులు





**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** వచ్చే ఆగస్టు 15న కల్లూరుగూడెం పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం అయ్యేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ఆదేశాలు చేశారు.శుక్రవారం వేంసూరు మండల పరిధిలోని కల్లూరు గూడెంలో శరవేగంగా నిర్మాణం జరుగుతున్న పామాయిల్ ఫ్యాక్టరీ ని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే పామాయిల్ సాగులో తెలంగాణ నెంబర్ వన్ గా ఉంది అని,రాబోయే రెండు మూడు సంవత్సరాలలో పామాయిల్ సాగు విస్తీర్ణం 10 లక్షల ఎకరాలు చేయడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం అని,సాగుకు అనుగుణంగా ప్రతి జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీ ఉండే విధంగా చర్యలు తీసుకుంటాం అని,మినిమం గ్యారంటీ ధర లభించే విధంగా కేంద్రంపై ఒత్తిడి పెంచే విధంగా దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ శాఖ మంత్రులతో కలిసి త్వరలో ప్రధానమంత్రి తో భేటీ ఔతామని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన అవకాశంతో, శ్రీరామచంద్రుని దయతో ఖమ్మం జిల్లాని అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని, భవిష్యత్తులో మిగిలిపోయిన పనులను కూడా పూర్తి చేస్తానని మంత్రి తుమ్మల హామీ ఇచ్చారు.బుగ్గపాడుకి ఇప్పుడు వస్తున్న పరిశ్రమతో పాటు రెండు మూడు నెలల్లో మరో రెండు మూడు ఫ్యాక్టరీలు వచ్చే విధంగా చర్యలు చేపట్టబోతున్నామని తుమ్మల వెల్లడించారు.అభివృద్ధిలో ఖమ్మం జిల్లాను తెలంగాణలో నెంబర్ వన్ గా ఉంచడమే తన లక్ష్యం అని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు, ఎసిపి వసుంధర యాదవ్, వివిధ శాఖల అధికారులు,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# కొత్తకోట మండలంలో అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం

### బీ పీ.ఆర్ గార్డెన్ సమీపంలో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన కారు

### తండ్రి మృతి కుమారులకు మరొకరికి తీవ్ర గాయాలు

### పీర్లను చూసేందుకు వెళ్తూ ఈ ఘటన

### కానాయపల్లి గ్రామంలో విషాద ఛాయలు



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** కొత్తకోట మండలంలో అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బీ పీ.ఆర్ గార్డెన్ సమీపంలో ద్విచక్ర వాహనాన్ని కారు బలంగా ఢీకొట్టింది. ఒకరు మృతి చెందగా 3 కి తీవ్ర గాయాలు అయినా సంఘటన బిపిఆర్ గార్డెన్ సమీపంలో జరిగింది. పోలీసులు స్థానికుల వివరాల ప్రకారం వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామానికి చెందిన ఈర్పునూరి వెంకట్ కుమార్ (45) అనే వ్యక్తి తమ ఇద్దరి కుమారులను, అతని స్నేహితుడు కొండిగారి రాజు కలిసి ద్విచక్ర వాహనంపై కొత్తకోటలో పీర్లను చేసేందుకు అర్ధ రాత్రి బయలుదేరారు. బిపిఆర్ గార్డెన్ సమీపంలో వెళ్తుండగా కొత్తకోట నుండి వనపర్తి వెళ్తున్న కార్ అతి వేగంగా అజాగ్రత్తగా వెళ్తూ ముందు వస్తున్నా బైక్ ను బలంగా డికొట్టింది. స్థానికులు గుర్తించి వనపర్తి ప్రభుత్వ హాస్పిటల్ కు తరలిస్తుండగా వెంకట్ కుమార్ మృతి చెందారు. వారి కుమారులు, రాజు అనే వ్యక్తికీ తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ కు తరలించారు. ఈ ఘటనతో కానాయపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నావు. ఒకే కుటుంబంలో ఈ పరిస్థితి నెలకొనడంతో అందరు నివ్వేరపోయారు. కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అయ్యారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ విజయవంతానికి ప్రతి ఒక్క ఓటరు భాగస్వామి కావాలి

### ఇటిక్యాల రెవెన్యూ ఇన్స్ పెక్టర్ మరియు (ఎస్ ఐ ఆర్ ) సూపర్వైజర్ మధు కుమార్



**ఇటిక్యాల అక్షిత న్యూస్:** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు చాగాపురం ప్రజలు పూర్తి సహకారం అందించాలని ఇటిక్యాల మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఎస్ ఐ ఆర్ ) సూపర్వైజర్ మధు కుమార్ పిలుపునిచ్చారు. గురువారం గ్రామంలోని 5 వ వార్డు నందు ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంలో భాగంగా రిపోర్టర్ ఎద్దుల.దేవేందర్ రెడ్డి(అక్షిత న్యూస్ జిల్లా రిపోర్టర్) ఇంటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తున్న బి.ఎల్.ఓల పనితీరును ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీని వేగవంతంగా,పారదర్శకంగా పూర్తి చేయాలని బిఎల్ఓ జి.భాగ్యమ్మను ఆదేశించారు. అర్హులైన ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారం తప్పనిసరిగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రజలకు ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని సూపర్వైజర్ మధు కుమార్ అన్నారు. అనంతరం స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడిన ఆయన ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ప్రాముఖ్యతను వివరించారు. ఓటరు జాబితాలను మరింత ఖచ్చితమైనవి, పారదర్శకమైనవి మరియు తప్పులు లేనివిగా రూపొందించేందుకు ఈ కార్యక్రమం అత్యంత కీలకమని మధు కుమార్ పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఓటరు తమ వ్యక్తిగత వివరాలను జాగ్రత్తగా పరిశీలించి,అవసరమైన పత్రాలను జతచేసి ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తిగా నింపి సంబంధిత బూత్ స్థాయి అధికారులకు అందజేయాలనీ ఆయన కోరారు.ప్రజల సహకారంతోనే సమగ్ర, విశ్వసనీయ ఓటరు జాబితాల రూపకల్పన సాధ్యమవుతుందని మధుకుమార్ తెలిపారు.ప్రజలందరూ ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిపిఓ నాగరాజు,వడ్డే పరశురాముడు(జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు) ఉప సర్పంచ్ పరశురాముడు, వార్డ్ మెంబర్ రామకృష్ణ, మైనార్టీ మండల అధ్యక్షుడు అల్లా బకాష్, ఎండి మతీన్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.